క్లుప్తంగా

ఎంఈఓ-2గా నరశింహారావు



అచ్చంపేట: అచ్చంపేట మండల ఎంఈఓ-2 గా రాయపాటి నరశింహారావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. వీరు కారంపూడి మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంఈఓ వి.రాజశేఖర్ బదిలీపై తుళ్లూరు మండల వెళ్లారు. విద్యా వ్యవస్థను పటిష్ఠ పరిచేందుకు ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంఈఓ-1 కార్యాలయ విధులు నిర్వహించవలసి ఉండగా, ఎంఈఓ-2 క్షేత్ర స్థాయిలో పాఠశాలల పనితీరు పర్యవేక్షించవలసి ఉంది. ఎంఈఓ-1 నియామకం జరగవలసి ఉంది. ఈ సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు ఎంఈఓ-2ను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

24న సత్తెనపల్లిలో జాబ్‌మేళా

ముప్పాళ్ళ: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్‌మేళా ఈ నెల 24వ తేదీన జరుగుతుందని ఎంపీడీఓ పీ.పుట్టారెడ్డి బుధవారం తెలిపారు. పదవతరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ చదువుకున్నవారంతా తమ బయోడేటా, అర్హత పత్రాలతో సత్తెనపల్లిలోని ప్రగతి డిగ్రీకాలేజీ, రఘురాంనగర్‌లో జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. ఈ మేళాకు సుమారు 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.10వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే ఈ మేళాకు నిరుదోగ్యయువతి, యువకులు హాజరు కావచ్చన్నారు.

క్రోసూరు ఎస్‌ఐగా పాల్ రవీందర్



క్రోసూరు: క్రోసూరు ఎస్‌ఐగా పాల్‌రవీందర్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. అచ్చంపేట ఎస్‌ఐ గా పని చేస్తూ క్రోసూరుకు బదిలీ పై వచ్చారు. ఇప్పటి వరకు అమరావతి ఎస్‌ఐ షేక్ మహబూబ్ సుభాని ఇన్‌చార్జి ఎస్‌ఐగా పనిచేసారు. ఈసందర్భంగా ఎస్‌ఐ పాల్ రవీందర్ మాట్లాడుతూ ప్రజలు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడుతానని తెలిపారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాలు సందర్శించి అక్కడి ప్రజలు, పెద్దలతో మాట్లాడుతానని చెప్పారు.

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ



నకరికల్లు: పేద విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్య ఉచితంగా లభించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న జగనన్న విద్యాదీవెనను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి తెలిపారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు బుధవారం జగనన్న విద్యాదీవెన కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చేర్చిన నాటి నుంచి ఉన్నత చదువులు పూర్తయ్యే వరకు ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, మార్తెళ్ల శ్రీనివాసరావు, సలీల్, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

క్రోసూరు: క్రోసూరులోని యూనియన్ బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఆర్బీఐ ఆదేశాల మేరకు స్థానిక జెడ్పీపాఠశాలలో విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో 8,9,10 తరగతులు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో ప్రథమ బహుమతి 88 త్యాళ్లూరు జెడ్పీపాఠశాల విద్యార్థి సాధించగా, ద్వితీయ బహుమతి ఊటుకూరు జెడ్పీపాఠశాల విద్యార్థి, తృతీయ బహుమతి క్రోసూరు జెడ్పీ పాఠశాల విద్యార్థి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఏసురత్నం, యూనియన్ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నేడు వీఆర్వోల సమీక్ష సమావేశం

సత్తెనపల్లి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం జరుగుతుందని తహసీల్దారు ఎస్.సురేష్ బుధవారం తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్వో, వీఆర్ఏల హాజరు, నీటి తీరువా డేటా ఎంట్రీ, వసూళ్లు, కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల జారీ, ఐడి కార్డులు, యూనిఫామ్, తదితర వాటిపై సమీక్ష జరుగుతుందన్నారు. కౌలు రైతులకు సంబంధించిన సీసీఆర్సీ కార్డుల ప్రోగ్రెస్ తక్కువగా ఉన్నవారు తగిన వివరణలతో హాజరు కావాలన్నారు.

జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేద్దాం

మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి



మాట్లాడుతున్న కమిషనర్ కొలిమి షమ్మి

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పై పట్టణ పరిధిలోని సచివాలయ సిబ్బందికి బుధవారం టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష పథకంలో నిర్వహించాల్సిన విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ కొలిమి షమ్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 23న జగనన్న సురక్ష పథకం ప్రారంభ మవుతుందన్నారు. ఈ కార్యక్రమం పై 23 నుంచి ఈనెల 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారి విధులతో పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సాంబశివరావు, పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాల్లో పని చేస్తున్న పలు విభాగాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యం....

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు వలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష గురించి వివరిస్తార న్నారు. అర్హతలను గుర్తించి వారిని సచివాలయాలకు ఆహ్వానించి వారికి అవసరమైన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లను అదే రోజు అందజేస్తారని చెప్పారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

సుపరి పాలనకే సురక్ష

పెదకూరపాడు: జగనన్న సురక్ష పథకాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు మండల సచివాలయ కన్వీనర్ మాగులూరి అనిల్‌కుమార్ అన్నారు. పెదకూరపాడులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి వివిధ ధ్రువ పత్రాలు లేకుండా పథకాలు పొందలేని వారిని వలంటీర్లు గుర్తించాలన్నారు. వారందరిని సచివాలయలకు తీసుకువచ్చి కావాల్సిన ధ్రువపత్రాలకు దరఖాస్తు పెట్టించనున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్ష సమావేశాలు విజయవంతం చేద్దాం

రాజుపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సమావేశాలను అధికారులు , ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను క్యాంప్‌ల ద్వారా తెలియజేయాలని ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డిలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాలపై ఎంపీడీఓ కార్యాయలంలో సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి, ప్రతి గడపకు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, గృహసారధులు బృందాలుగా వెళ్లి సమస్యలను తెలుసుకోవాలని వివరించారు. నెల రోజులపాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలు ధృవీకరణ పత్రాల జారీకి ఎలాంటి రుసుములు తీసుకోకుండా మండలంలో 14 గ్రామ సచివాలయాలలో 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రెండు బృందాలుగా ఏర్పడి క్యాంప్‌లు నిర్వహిస్తారని తెలిపారు. క్యాంప్‌ల్లో వచ్చిన దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరిస్తామని, ధృవీకరణ పత్రాలు జీరీ చేసేందుకు సర్వీసు చార్జీలు వసూలు చేయమని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, వైస ఎంపీపీ హరి సూరమ్మనాగేశ్వరరావు, తహసీల్దారు నళిని, మార్కెట్ యార్డు చైర్మన్ కొండ్రెడ్డి పరమేష్, ఏపీవో సీహెచ్ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి

జగనన్న సురక్ష విజయవంతం కావాలి

నకరికల్లు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమర్థవంతంగా పనిచేయాలని ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడీఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా వివిధరకాల పథకాలకు అర్హులుగా గుర్తించిన వారికి ఆగస్ట్ 1న లబ్ధిచేకూరుస్తామన్నారు. అర్హత ఉన్నవారిని గుర్తించేందుకు ప్రతి ఇల్లు జల్లెడపట్టాలని సూచించారు. జులై 1 నుంచి అన్ని వార్డులు, గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయంచిదన్నారు. ప్రత్యేక క్యాంపుల్లో 11 రకాల సేవలు, ధృవీకరణపత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీ వసూలు చేయరన్నారు. మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, ఈఓపీఆర్డీ గిరిధర్, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తెనపల్లి: పట్టణంలో 11 కెవి లైన్‌లో ట్రీ కటింగ్ కారణంగా సత్తెనపల్లి పట్టణంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ సత్తెనపల్లి టౌన్ ఏఈ పి.రవికిరణ్ బుధవారం తెలిపారు. ఏదైనా విద్యుత్ సంబంధించిన సమస్యలకు సత్తెనపల్లి టౌన్ ఫ్యుజ్ ఆఫ్ కాల్ నంబరు : 9494116238 కు ఫోన్ చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయంకు విద్యుత్ వినియోగ దారులు సహకరించాల ని కోరారు.

మద్యంబాటిళ్ల పట్టివేత

అమరావతి: మండల పరిధిలోని అత్తలూరు గ్రామంలో బుధవారం రాత్రి అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు గ్రామంలో పోనకల నరేష్ అనే వ్యక్తి తన దుకాణంలో అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నాడన్న సమాచారంతో సీఐ బ్రహ్మం ఆదేశాల మేరకు ఎస్ నాగేంద్రరావు దాడిచేశారు ఈదాడిలో 23 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితుడు నరేష్ కేసు నమోదు చేశారు.

24న వేలం పాటలు

క్రోసూరు: క్రోసూరులోని వీరభద్రస్వామి దేవస్థానంలో ఈనెల 24న అచ్చంపేట మండలంలో ఓర్వకల్లు గ్రామంలోని గంగాదేవీ పేరంటాళ్ల అమ్మవారి తిరునాళ్లకు వివిధ రకాల విక్రయాలకు,సేకరణలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఈఓ గాదె రామకోటిరెడ్డి బుధవారం తెలిపారు. జిల్లా దేవాదాయశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈఏడాది జూన్ 10 వ తేదీ నుంచి వచ్చే ఏడాది జూన్ ఆరవ తేదీ వరకు సంవత్సరం పాటు కు సంబంధించిన పాటలు ఉదయం 10 పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వివక్షలేకుండా పేదలందరికి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



మహిళలకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి: కులం, మతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని పెదకూరపాడు శాసన సభ్యులు శ్రీ నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం మండల పరిదిలోని మండెపూడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంచి చేయాలన్న సంకల్పం ఉంటేనే గ్రామస్వ రాజ్యం సాధ్యమన్నారు. ఆ సంకల్పంతోనే ప్రతి గ్రామాన్ని సంక్షేమ మార్గంలో నడిపిస్తున్నామన్నారు. అవినీతి లేని పారదర్శక పాలన జగనన్నతోనే సాధ్యమైందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తేనే సాయం అందేదని.. కానీ ఇప్పుడు ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా.. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో సంక్షేమ సాయం జమ చేస్తున్నామన్నారు. నాలుగేళ్లలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. తమ ప్రభుత్వం మంచి చేస్తోందని భావిస్తేనే తమను ఆశీర్వదించాలని ధైర్యంగా అడుగుతున్నామన్నారు. మండెపూడి గ్రామంలో 18.1 కోట్లరూపాయలతో సంక్షేమాభివృద్ధి చేశామన్నారు. అందులో రూ. 16కోట్ల రూపాయలు సంక్షేమసాయం కింద గ్రామస్తులకు అందచేశామని, 2.1కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు డైరక్టర్ కోట హరిబాబు, గ్రామసర్పంచ్ పిల్లుట్ల వెంకటేశ్వర్లు, ఎంపిటీసీ కోట వెంకటేశ్వరరావు, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి,ఎంప్రాయి, నెమలికల్లు సర్పంచ్‌లు నాయుడు రాంబాబు, కోపూరి రాంబాబు వైఎస్సార్ సీపీ నాయకులు ,ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, చిలకా సాంబయ్య,,మాదాసు రాంబాబు తదితరులతో పాటుగా పలుగ్రామాల, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైకుంఠపురంలో పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ

అమరావతి: పేదల సొంతింటి కల తీర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని పెదకూరపాడు శాసన సభ్యులు శ్రీ నంబూరు శంకరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావు మాట్లాడుతూ కేవలం ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇల్లు కట్టించి ఇవ్వడం జగనన్న పాలనలోనే సాధ్యమైందన్నారు. ఇళ్లస్థలాలు అందుకున్న వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో సొంతిల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ప్రలందరికీ మరింత మేలు జరిగే విధంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. గ్రామ ఉపసర్పంచ్ గుబ్బా వెంకటేశ్వరరావు, జెడ్పీకో అప్షన్‌మెంబరు షేక్‌హష్మీ,వైఎస్సార్‌సీపీనాయకులు రామారావు, శ్రీనివాసరావు, పెద్దబ్బాయి, శ్రీనివాసరావు, తహసీల్దార్ విజయశ్రీ ఎంపిడిఓ మాధురి పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేద్దాం

ఎంఈఓ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరావు, ఎంఈవో-2 రాఘవేంద్రరావు



సమావేశానికి హాజరైన ప్రధానోపాధ్యాయులు

సత్తెనపల్లి: విద్యారంగానికి సంబంధించి పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి మండలం ముందంజలో ఉండేలా ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయుడు పని చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు చెప్పారు. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సత్తెనపల్లి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనందున రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న విద్యా కానుక, పాఠశాలల ఆధునీకరణకు నాడు-నేడు, జగనన్న గోరుముద్ద ఇలా అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఆ పథకాలు సక్రమంగా క్షేత్రస్థాయిలో ప్రతి విద్యార్థికి అందేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనన్నారు. మండల విద్యాశాఖ అధికారి -2 ఏ.రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యాశాఖ సన్నద్ధత, విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. సమావేశంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తది తరులు ఉన్నారు.

ప్రతి రైతు పశులకు బీమా చెల్లించుకోవాలి



పశువైద్యశాలలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి

రాజుపాలెం: మండలంలోని ప్రతి రైతు తన పశువులకు వైఎస్సార బీమా చేయించుకోవాలని పల్నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.కాంతారావు తెలిపారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలను పల్నాడు జిల్లా పశువర్ధక శాఖ అధికారి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్బంగా ప్రతి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గేదెలకు, ఆవులకు, ఎద్దులకు దున్నపోతులకు, పందులకు పశుబీమా వర్తిస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారుడు 20శాతం చెల్లిస్తే ప్రభుత్వం 80 శాతం చెల్లించి బీమా చేస్తోందని తెలిపారు. గొర్రెలు, మేకలకు కూడా బీమా వర్తిస్తున్నట్లు తెలిపారు. రూ. 30వేలు చేసే గేదలకు, ఆవులకు లబ్ధిరుడు రూ. 384లు చెల్లించాలని తెలిపారు. గతంలో ప్రమాదవశాత్తు చనిపోయిన 330 గేదెల రైతులకు పది రోజుల్లో బీమా డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. పశువైద్యాధికారి డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ రైతులు బీమా కట్టడానికి ముందుకు రావడం లేదని, అందు వలనే నత్త నడక నడుస్తోందని తెలిపారు. ఇప్పటికే మండలంలో 81 గేదెలకు మాత్రమే భీమా చేసినట్లు తెలిపారు.

యోగాతో ఆరోగ్యకర జీవితం



యోగాసనాలు వేస్తున్న స్వామి వివేకానంద చైతన్య భారతి సభ్యులు



యోగా డే సందర్భంగా ఆంగ్లంలో యోగా డే రూపకంలో విద్యార్థినులు

సత్తెనపల్లి: దైనందిన జీవితంలో ఒత్తిడి పెరిగి అనవసర మానసిక రోగాలు తెచ్చుకుంటున్న ప్రజలకు యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని సీనియర్ న్యాయవాది ఎమ్‌వి సుబ్బారెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తెనపల్లి మండల న్యాయ సేవ అధికార కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తీవ్రమైన మానసిక ఒత్తిడితో సతమతమవుతున్నారన్నారు. వీటన్నిటిని దూరం చేసేందుకు యోగ ఒక చక్కని ఔషధంగా పనిచేస్తుందన్నారు. సీనియర్ న్యాయవాదులు ఇ.ఎల్లారెడ్డి, చలువాది చిన్న సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, మాధంశెట్టి వేదాద్రి, అన్నెం వెంకటకృష్ణారెడ్డి, కృష్ణ పారాలీగల్ వలంటీర్ ఖాజా, పాల్గొన్నారు.

స్వామి వివేకానంద చైతన్య భారతీ ఆధ్వర్యంలో..

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో యోగా గురువు జేపీఎస్ శాస్త్రి మాట్లాడుతూ దీర్ఘకాలిక రుగ్మతులను దూరం చేసి మనోధైర్యాన్ని, మానసిక వికాసాన్ని యోగ పెంచుతుందన్నారు.

పెదకూరపాడులో..

విద్యార్థులు చదువులపై దృష్టిని కేంద్రీకరించేందుకు, ఒత్తిడిని అధికమించేందుకు ప్రతి రోజూ యోగా చేయాలని ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మండలంలోని 75 త్యాళ్లూరి జిల్లా పరిషత్ హైస్కూలులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులచేత యోగాసనాలు వేయించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అమరావతి: మానవున్ని స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చడానికి యోగా ఉపకరిస్తోందని ఆయుర్వేద వైద్యాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక యోగాశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి యోగాశ్రమ కమిటీ సభ్యులు తల్లం బంగారయ్య అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడంద్వారా మానసిక ప్రశాంతతతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈసందర్భంగా యోగా గురువు గిరి స్వామి ఆధ్వర్యంలో యోగాశ్రమ సభ్యులు యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో శనగవరపు రామ్మోహనశర్మ, గోగినేని విజయలక్ష్మీతోపాటుగా యోగాభిమానులు, యోగాశ్రమ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ: యోగాతో శరీరానికి మానసిక ఉల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండలంలోని వివిధ గ్రామాల్లో గల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుర్వేద వైద్యులు ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగా ప్రక్రియను ఒక అలవాటుగా చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నారు.అత్తలూరు ఆర్‌సిఎం పాఠశాలలో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో యోగాదినోత్సవం నిర్వహించారు.

యోగా డే విన్యాసాలు

నకరికల్లు : యోగాతో మానసిక ప్రశాంతత లభించి లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులకు ఉపకరిస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి తెలిపారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించిన యోగా డే ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు సూర్య నమస్కారాలు, పిరమిడ్ సూర్య నమస్కారాలు, యోగాడే మానవహారం, వందన సమర్పణ రూపకం చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం యోగా గురించి ప్రయోజనాలను విద్యార్థినులకు వివరించారు.

ముప్పాళ్ళ జెడ్పీ పాఠశాలలో యోగా డే

ముప్పాళ్ళ: అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను బుధవారం వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగా ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కె.నాగేంద్రమ్మ మాట్లాడుతూ ప్రతి రోజు గంట పాటు విద్యార్థులు యోగా చేసినట్లయితే ఒత్తిడిని జయించి మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు.

యోగాతో ఏకాగ్రత

అచ్చంపేట: యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థులంతా ప్రతిరోజు తప్పనిసరిగా కొద్ది సమయం యోగా చేయడానికి కేటాయించాలని హెచ్‌యం చిగురుపాటి కళ్యాణి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహైస్కూలు ఆవరణలో బుధవారం పాఠశాల విద్యార్థులచే యోగా ఆసనాలు చేయించారు.

ఉపాధి కూలీలతో యోగా దినోత్సవం

నకరికల్లు: మనసు, శరీరం కలిస్తేనే యోగమని, ఉపాధికూలీలు సైతం యోగా చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం సిద్ధిస్తోందని ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అమృతసరోవర్ పథకం కింద ఎంపికైన గుండ్లపల్లి, రూపెనగుంట్ల, దేచవరం, చేజర్ల గ్రామాల్లో ఏపీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగాదినోత్సవం బుధవారం నిర్వహించారు. అమృతసరోవర్ పథకంలో చెరువును మంచినీటి కోసం కాపాడుకోవాలని సూచించారు.

ఘనంగా యోగా దినోత్సవం

క్రోసూరు: యోగాతో వసుధైక కుటుంబం ఏర్పడుతుందని, భారత దేశం ఒక వసుధైక కుటుంబంగా మనుగడ సాగించడం వల్ల ప్రపంచ దేశాల్లో భారతదేశం కీర్తి ప్రతిష్ఠలు మారు మ్రోగుతుందని పంచాయతీ విస్తరణాధికారి పి.శివరామయ్య అన్నారు. కులాలు ,మతాలు, వర్గాలన్నీ ఎన్ని ఉన్నప్పటికీ మన దేశంలోని ప్రజలందరూ ఒకే కుటుంబాగా జీవిస్తుంటారని అన్నారు

ఏరియా వైద్యశాల అభివృద్ధికి చేయూత



అనూషను సత్కరిస్తున్న రామకృష్ణ, డాక్టర్ లక్ష్మణరావు, సిబ్బంది

సత్తెనపల్లి: అట్టహాసాలకు దూరంగా, తన జన్మ దినోత్సవ వృథా ఖర్చులు తగ్గించుకుని ఏరియా వైద్యశాల అభివృద్ధిలో తానూ భాగ స్వామ్యమయ్యారు పట్టణంలోని మహిళా కళాశాల డైరెక్టర్ గంగారపు అనూష బుధవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రూ. 30 వేల విలువైన 25 సెలైన్ స్టాండ్లను అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ సమక్షంలో అందించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాల అభివృద్ధిలో భాగంగా వనరులు, వసతులు, వైద్య సేవల్లో ఇతోధిక పురోగతి సాధించడంపై స్ఫూర్తి పొంది తాను ఈ చిన్న చేయూత నందిస్తున్నానని అనూష చెప్పారు. అనూష సహృదయతను, సామాజిక బాధ్యతను ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ, సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావులు అభినందించి, జన్మ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలు వాలతో సత్కరించారు.

● నేడు బూత్ లెవల్ అధికారుల సమావేశం

ముప్పాళ్ళ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీన బూత్‌లెవల్ అధికారుల సమావేశం జరుగుతుందని తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్ బుధవారం తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల బూత్‌లెవల్ అధికారులు హాజరు కావాలన్నారు.